

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.01.04.2023

సాక్షి

## త్వరగా ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం

ప్రతి నెల రెండు రోజులలో పౌరహక్కుల దినోత్సవాలను జరపాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి చెప్పారు. కలెక్టరేట్‌లో జరిగిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కేసులను వీలైనంత వరకు త్వరగా పరిష్కరించాలని, సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎస్పీ గౌతమి సాలి, డీఆర్వో పి.వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Date: 01/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

# పౌర హక్కుల పరిరక్షణ బాధ్యత అధికారులదే

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజలందరి పౌర హక్కులు కాపాడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధు, ఎం.అప్పలరాజు అన్నారు. కూండ్రం సచివాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సదస్సులు పెట్టి అధికారులు హాజరు కాకపోతే ప్రయోజనం ఏమిటని వారు ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీలకు చెందిన రేషన్ డిపోను వెంటనే తెరిపించాలని కోరారు.



దిబ్బపాలెంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సమాజంలో అన్ని వర్గాలు సమానమే. ప్రజలంతా కలిసి కులవివక్షకు అవకాశంలేని సమాజాన్ని సృష్టించాలని అచ్యుతాపురం, మునగపాక తహసీల్దార్లు శ్రీనివాసరావు, వినయ్‌కుమార్ కోరారు. అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం సెజ్ కాలనీ, మునగపాక మండలం మూలపేట ఎస్సీ కాలనీల్లో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికి ఉన్నతమైన ఆలోచనలతో ముందుకెళ్లాలని కోరారు. సెజ్‌మూలంగా భూములు, ఇంటిస్థలాలు పోయినా నేటికీ పూర్తిస్థాయిలో ఇక్కడ ఇంటిస్థలాలు కేటాయించలేదని, తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని దిబ్బపాలెం వాసులు వివరించారు. స్థానికుల ఇబ్బందులను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఎంపీడీఓలు విజయలక్ష్మి, రవికుమార్, మునగపాక ఎస్సై మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

Date : [illegible]

PageN[illegible]

epaper.eenadu.net

# మత్తు పదార్థాలతో యువత జీవితం నాశనం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలను వాడడం వల్ల జీవితం నాశనం అవుతుందని చోడవరం ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసీ కేంద్రం, ఎన్ఎస్ఎస్, నెట్వేస్ సంస్థ ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌తో పట్టుబడితే తీవ్ర శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి భవిష్యత్తు దెబ్బతింటుందని చెప్పారు. హెరాయిన్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటైతే వాటికి బానిసలా మారి ప్రాణాలను సైతం కోల్పోయే స్థితికి చేరుకుంటారని తెలిపారు. ప్రిన్సిపల్ రామచంద్రరావు మాట్లాడుతూ డ్రగ్స్ పెను భూతంలా యువతను చెడు మార్గం వైపు పట్టించి సర్వనాశనం అవ్వడానికి కారణమవుతుందన్నారు. నెట్వేస్, ఐక్యూఏసీ ప్రతినిధులు నూకరాజు, ప్రసాద్ బాబు, అధ్యాపకులు మాల్యాద్రి, లక్ష్మి, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

## చట్టాలపై అవగాహన తప్పనిసరి



**మాట్లాడుతున్న ఎస్ఐ అలీ**

మునగపాక : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ మహమ్మద్ అలీ సూచించారు. పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా మండలంలోని మూలపేట దళితవాడలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నారు. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్, ఎంపీడీవో రవికుమార్, ఈవోఆర్డీ ఈశ్వరరావు, పంచాయతీ వార్డు సభ్యురాలు హైమావతి పాల్గొన్నారు.

Date: 01/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

## నాణ్యమైన హెల్మెట్లతో రక్షణ

మునగపాక: ప్రతి ఒక్కరూ నాణ్యమైన హెల్మెట్‌లు వినియోగించాలని ఎస్ఐ మహమ్మద్ అలీ కోరారు. శుక్రవారం ఆయన మునగపాక మెయిన్‌రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపినా, పరిమితికి మించి లోడ్‌తో వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలన్నారు.

Date: 01/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## 'పోలవరం ఎత్తు తగ్గిస్తే ఊరుకోం'

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ప్రజల ఆశాదీపమైన పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి హెచ్చరించారు. అనకాపల్లిలో శుక్రవారం జరిగిన మాజీ ఎమ్మెల్యే గోవిందరావు శతజయంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు సాధనకు గోవిందరావు పలు పర్యాయాలు ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పదవిని సైతం తృణప్రాయంగా విడిచి పెట్టిన మహానేత గోవిందరావు అన్నారు. దీంతో ఆయన శత జయంతి ఉత్సవాలను చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సదస్సులో సీపీఎం జిల్లా నాయకుడు లోకనాథం, సీపీఐ జిల్లా నాయకుడు రాజాన దొరబాబు, తెదేపా నాయకుడు నీలబాబు, గోవిందరావు కుమారుడు సీనియర్ కార్డియాలజిస్టు శరత్‌చంద్ర పాల్గొన్నారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

epaper.eenadu.net

## ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారంలో జిల్లా నేతలు

**అనకాపల్లి, న్యూస్‌టుడే:** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన వేపాడ చిరంజీవిరావు ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లాకు చెందిన పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు. శాసనమండలిలో శుక్రవారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తెదేపా అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కలిసి చిరంజీవిరావు దంపతులను సత్కరించారు. తెదేపా ఇన్‌చార్జులు పి.వి.జి.కుమార్, బత్తుల తాతయ్యబాబు, పింఛనుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుద్ద కాశీ విశ్వేశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కడిమిశెట్టి నర్సింగరావు పాల్గొన్నారు.



చిరంజీవిరావును అభినందిస్తున్న బుద్ద, తాతయ్యబాబు, కుమార్, రఘువర్మ తదితరులు

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

epaper.eenadu.net

## 'సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు తగదు'



జనసేన పార్టీ నాయకుల నిరసన

**నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే:** అనకాపల్లి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అధికారులు పట్టణానికి దూరంగా తరలించే ఆలోచనను విరమించుకోవాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యాలయం వద్ద శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సరైన మౌలిక వసతులు, రవాణా సౌకర్యంలేని చోటకు రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. పార్టీ నాయకులు దూలం గోపి, మల్ల శ్రీను శ్యామ్ పాల్గొన్నారు.

### జనసేనకు పెరుగుతున్న ఆదరణ

**రాంబిల్లి, న్యూస్‌టుడే:** జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బైలపూడి రాందాసు చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన మండల కమిటీ ఎన్నికలు జరిగాయి. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడిగా పప్పల నూకన్నదొర (కొప్పుగొండుపాలెం), ప్రధాన కార్యదర్శిగా చోడిపల్లి ప్రసాద్ (వాడనర్సాపురం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# చంద్రబాబు, రామోజీ తోడు దొంగలు

- ఇద్దరూ ప్రజాధనాన్ని లూటీ చేశారు
- కేసుల్లో ఇరుక్కున్నపుడే దళితులు గుర్తొస్తారు
- మంత్రి మేరుగ నాగార్జున విమర్శలు

**నక్కపల్లి:** చంద్రబాబునాయుడు, రామోజీరావులు తోడు దొంగలని, ఇద్దరికీ కేసుల్లో ఇరుక్కున్నప్పుడే దళితులు గుర్తొస్తారని, వారిని అడ్డంపెట్టుకుని రాజకీయం చేసి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తుంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆరోపించారు. శుక్రవారం ఆయన నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాల్సిన రూ.375 కోట్ల ప్రభుత్వ ధనాన్ని చంద్రబాబునాయుడు తన ఖాతాల్లోకి జమ చేసుకున్నారన్నారు. ఇక చంద్రబాబు మార్గదర్శి చీటీల పేరుతో వందల కోట్ల ప్రజాధనాన్ని తన వ్యక్తిగత, ఇతర వ్యాపార సంస్థల ఖాతాల్లోకి వేసుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఇద్దరి అవినీతి బాగోతం ఇటీవల దర్యాప్తు సంస్థల విచారణలో వెల్లడయిందన్నారు. మార్గదర్శి వ్యహారాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి బాగోతం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు చంద్రబాబు, రామోజీలు కలిసి రాష్ట్రంలో దళితులపై హత్యలు పెరిగిపోతున్నాయంటూ రాద్ధాంతం ప్రారంభించారన్నారు. కాల్‌మనీ కేసుల్లో టీడీపీ ఎమ్మెల్యేలు ఇరుక్కుపోతే దానిపై అసెంబ్లీలో ప్రతిపక్ష వైఎస్సార్‌సిపి సభ్యులు చర్చకు పట్టుబట్టారని.. అంబేద్కర్ అంశాన్ని తీసుకువచ్చి కాల్‌మనీ అంశం చర్చకు రాకుండా పక్కదారి పట్టించారని మండిపడ్డారు. జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, కా పు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు.

Date: 01/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 7
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# అధికారం మాది... అడిగేదెవరు?

**దుప్పితూరు చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

అచ్యుతాపురంలో మట్టి, గ్రావెల్ అక్రమ వ్యాపారం మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా కొనసాగుతోంది. ప్రభుత్వ భూములు, గెడ్డలు, చెరువులను కేంద్రంగా చేసుకొని మట్టిని తరలించుకుపోతున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పగలూ, రాత్రి తేడాలేకుండా మట్టి తరలిస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో దుప్పితూరు చెరువులో ఈ దందా సాగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.



దుప్పితూరు చెరువులో తవ్వుతున్న మట్టి

ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పుణ్యమా అని అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో మట్టి, కంకరకు ఎక్కడలేని డిమాండ్ ఏర్పడింది. అనుమతి ఉన్న కంకర క్వారీలు ఈ రెండు మండలాల్లో లేవు. ఇది అక్రమార్కులకు మరింత అవకాశంగా మారింది. వీరి చూపు దుప్పితూరు కూనిశెట్టి బలజవాని చెరువుపై పడింది. 80 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ చెరువు బాగు కోసం ఏషియన్ పెయింట్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 30 లక్షలు ఖర్చుచేసి చెరువులో ఉన్న పూడిక తీసి చుట్టూ గట్టును అభివృద్ధి చేసింది. అక్రమార్కులు ఈ చెరువును చేజేతులా పాడు చేస్తున్నారు. ట్రాక్టర్ మట్టి రూ. 1200 ధర పలకడంతో పలుకుబడి ఉన్న ప్రతి ఒక్కరూ మట్టిని తరలించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. రెండు రోజుల ముందువరకు రాత్రి సమయంలో మట్టి తవ్వకాలు సాగించారు. అధికారులు అడ్డుచెప్పరని తెలుసుకొని శుక్రవారం పట్టపగలే తవ్వకాలు కొనసాగించారు. సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఓ లేఅవుట్‌కు ఈ మట్టిని తరలిస్తున్నట్లు తెలిసింది. చెరువులో ఎక్కడపడితే అక్కడ గోతులు పెడుతూ మట్టిని తరలించేస్తున్నారు.

దీనిపై తహసీల్దార్ శ్రీనివాసరావును వివరణ కోరగా మట్టి తవ్వకాలు తనదృష్టికి రాలేదన్నారు. అనుమతులు లేకుండా చెరువుల్లో మట్టిని తవ్వితే క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలు స్వాధీనం చేసుకొని భారీగా అపరాధరుసుం విధిస్తామని హెచ్చరించారు. దీనిపై వీఆర్వోలను అప్రమత్తం చేసి వారిని బాధ్యులు చేస్తామని చెప్పారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# ఉపాధి కూలీలకు సదుపాయాలు ఏవీ?

» పని ప్రదేశంలో కనీసం నీడ, తాగునీరు కూడా కరువే!
» టీడీపీ హయాంలో సమ్మర్ అలవెన్స్ పొందేవారు
» వైసీపీ ప్రభుత్వానికి వీటిపై చిన్నచూపు తగదు
» మాజీ మంత్రి అయ్యన్న



నర్సీపట్నం, మార్చి 31: ఉపాధి హామీ పథకం కింద ఎండలో పని చేస్తున్న కూలీలకు నీడ, తాగునీరు వంటి కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు. మండుటెండల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలు కనీసం తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 98 లక్షల మందికి జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. వీరిలో రోజూ పనికి వెళ్లే కూలీలు 55 లక్షలు ఉంటారని చెప్పారు. వీరు ఉదయం ఏడు గంటల నుంచి పదకొండు గంటల వరకు పనిలో ఉంటారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎండలో పని చేసే కూలీలకు వడ దెబ్బ తగల కుండా టెంట్లు, మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించేవారమని తెలిపారు. అంతేకాకుండా పని ప్రదేశాల్లో ఎమెర్జెన్సీ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచేవన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు కనీసం మంచినీళ్లు కూడా పోయడం లేదని ఎద్దేవా చేశారు. ఏప్రిల్ నెల వచ్చేసినా ఇంకా టెండర్ల దశలో ఉండటమేమిటని ప్రశ్నించారు. స్థానిక రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ఉపాధి హామీ పని ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. టీడీపీ హయాంలో కూలీలకు సమ్మర్ అలవెన్స్ కింద ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మే నెలల్లో 30 శాతం, జూన్ నెలలో 20 శాతం చొప్పున డబ్బులు అదనంగా ఇచ్చేవారమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక కూలీలకు ఇచ్చే అలవెన్సులను కూడా ఆపేశారని విమర్శించారు. ఉపాధి కూలీలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం తగదన్నారు.

Date: 01/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ABN ఆంధ్రజ్యోతి

# నర్సీపట్నంలో నిత్యం ట్రాఫిక్ సమస్య!

» చింతపల్లి రోడ్డులో ప్రయాణం అంటేనే వాహనదారులు హడల్ » మద్యం దుకాణం వద్ద ఇష్టారాజ్యంగా పార్కింగ్ » పెద్దగా పట్టించుకోని పోలీసులు

నర్సీపట్నం, మార్చి 31 : ఇక్కడి నర్సీపట్నం-చింతపల్లి రోడ్డులోని అబీద్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రం గా ఉంది. నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. ప్రాంతీయ ఆస్పత్రికి వెళ్లే అంబులెన్స్‌లు ఈ మార్గం నుండే రాకపోకలు సాగిస్తుంటాయి. తరచూ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి అంబులెన్స్‌లలోని రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ స్టేషన్, ఆర్అండ్‌బీ, జల వనరుల శాఖ, ఏఎస్పీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీతో పాటు, జూనియర్ కళాశాల ఈరోడ్డులోనే ఉండడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటున్నాయి. సరస్వతీ జంక్షన్ దాటిన తర్వాత కృష్ణాబజార్, పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో ట్రాఫిక్ నిలిచిపోతే బయటకు రావడం పద్మవ్యూహాన్ని తలపిస్తుంది. కృష్ణాబజార్ కూడలి నుంచి ఐదు రోడ్లకూడలికి వెళ్లే రోడ్డులో హోల్ సేల్‌షాపులు అధికంగా ఉండడంతో తోపుడుబండ్లు, లారీలు, వ్యాన్లు రోడ్డు మీద ఉంచి సరకు అన్‌లోడ్ చేస్తున్నారు.

### బస్సుల మళ్లింపూ ఓ కారణం

కృష్ణాదేవిపేటనుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు ఐదు రోడ్ల జంక్షన్ నుంచి కృష్ణాబజార్ రోడ్డుకి మళ్లిస్తున్నారు. వాస్తవానికి ఆర్టీసీ బస్సులు ఐదు రోడ్ల కూడలి, పాత మునిసిపల్ ఆఫీసు, పోలీస్ స్టేషన్ రోడ్డు నుంచి చింతపల్లి రోడ్డుకు రావాలి. ఆయిల్ మిగిల్చుకోవడానికి చుట్టూ తిరిగి రాకుండా ఆర్టీసీ డ్రైవర్లు ఐదు రోడ్ల కూడలి నుంచి కృష్ణాబజార్ రోడ్డుకి బస్సులు మళ్లిస్తున్నారని పలువురు అంటు న్నారు. దీంతో కృష్ణాబజార్ సెంటర్‌లో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.




నర్సీపట్నం- చింతపల్లి రోడ్డులోని ట్రాఫిక్‌లో నిలిచి పోయిన వాహనాలు

### ఇష్టారాజ్యంగా వాహనాల పార్కింగ్

ఇదిలావుంటే, ఇక్కడి బైక్ షోరూమ్ సమీపంలోని ప్రభుత్వ మద్యం దుకాణానికి వచ్చే మందుబాబులు ద్విచక్ర వాహనాలను ఆర్అండ్‌బీ రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. ఇలా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సెంటర్‌లో బస్సులు, లారీలు, ద్విచక్రవాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయి ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఫలితంగా ప్రాంతీయ ఆస్పత్రికి వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చింతపల్లి రోడ్డులో ప్రయణం చేయాలంటే ప్రజలు బెంబేలు పడుతున్నారు.

ఏఎస్పీ ఆఫీసు, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్‌లు ఈ రోడ్డులోనే ఉన్నాయి. నర్సీపట్నం డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఈ రోడ్డు నుంచే నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. అయినా ట్రాఫిక్ సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాల్సిందిగా అంతా కోరుతున్నారు.

Date: 01/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# అధ్యాపకుల అనుచిత ప్రవర్తన

## 'ఈనాడు'కు విద్యార్థినుల మొర

**అనకాపల్లి పట్టణం/గ్రామీణం, న్యూస్‌టుడే:** రేబాక పాలిటెక్నిక్‌లో ఇద్దరు అధ్యాపకులు విద్యార్థినుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారిని వేధించిన విషయం వెలుగులోకి వచ్చింది. మూడునెలల క్రితం కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఈసీఈ) విభాగంలో ఓ అధ్యాపకుడి తీరుపై ఓ విద్యార్థిని తన అన్నయ్య, వదినతో కలసి వచ్చి ప్రిన్సిపల్‌కి ఫిర్యాదు చేసింది. దీనిపై ప్రిన్సిపల్ విచారణ చేయగా అధ్యాపకుడు తాను అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, తనపై అపవాదు వేస్తున్నారని లేఖ రాసిచ్చారు. దీంతో ఈ వ్యవహారం అప్పటికి సద్దుమణిగింది. ఇటీవల ఈ అధ్యాపకుడితోపాటు ఇదే విభాగంలో మరో అధ్యాపకుడు విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, ల్యాబ్ టెస్ట్‌లో తప్పిస్తామని వేధిస్తున్నారంటూ బాలికలు 'ఈనాడు'కు లేఖ రాశారు. సొంత పనులు చేయించుకోవడంతో పాటు విద్యార్థులను కొడుతున్నారని, దీంతో మానసికంగా కుంగిపోయి ఒక విద్యార్థి చదువు మానేశాడని లేఖలో పేర్కొన్నారు. ఈ ఇద్దరు అధ్యాపకులపై ఈసీఈ విభాగాధిపతికి రాతపూర్వకంగా తెలిపినా ప్రయోజనం లేదని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ★ దీనిపై కళాశాల ప్రిన్సిపల్ ఐ.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావును వివరణ కోరగా ఈసీఈ అధ్యాపకుడిపై ఓ విద్యార్థిని తన అన్నయ్య, వదినతో కలసి వచ్చి మూడు నెలల క్రితం ఫిర్యాదు చేసిందన్నారు. దీనిపై అధ్యాపకుడిని ప్రశ్నించగా తనపై లేనిపోని నిందలు వేస్తున్నారని లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారన్నారు. తాజాగా ఆ అధ్యాపకుడితోపాటు మరొకరు వేధిస్తున్నారంటూ విద్యార్థినులు చేసిన ఫిర్యాదుపై ప్రశ్నించగా, విచారణ చేపడతామన్నారు.

Date : 01 … RA
PRADESH

ఈనాడు
epaper.eenadu.net

## గిరిజనుల కాగడాల ప్రదర్శన

**రావికమతం, గొలుగొండ, న్యూస్‌టుడే:** ఏప్రిల్ 5న చలో దిల్లీ ఆందోళనపై అజేయపురం, పెద్ద గరువు, డోలవానిపాలెం గ్రామాల్లోని గిరిజనులు గురువారం రాత్రి కాగడాల ప్రదర్శన చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, కౌలు రైతులకు సమగ్ర చట్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు కోరారు. చలో దిల్లీ ఆందోళనను విజయవంతం చేయాలని శుక్రవారం గొలుగొండలో సీఐటీయూ, రైతు సంఘ నాయకులు రాజు, నారాయణమూర్తి గోడపత్రికలను ఆవిష్కరించారు.

Date : 01/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## శివపురంలో చోరీ

**నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే:** శివపురం ఆంజనేయస్వామి ఆలయానికి సమీపాన కాండ్రేగుల వెంకట్ ఇంట్లో చోరీ జరిగింది. పట్టణ ఎస్సై గోవిందరావు కథనం ప్రకారం.. వెంకట్ సొంతపని మీద ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి మార్చి 3న బెంగళూరు వెళ్లి శుక్రవారం వచ్చారు. చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీం వచ్చి పరిశీలించింది. బంగారం, వెండి నగలు భద్రంగానే ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. కొంత నగదు పోయిందని బాధితుడు వెంకట్ ఫిర్యాదు చేయగా. . కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

**ధరూరు న్యూస్‌టుడే:** గద్వాల- రాయచూరు దారిలో తాయమ్మ మిట్ట వద్ద చెట్టుకు ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ కథనం మేరకు అనకాపల్లి జిల్లా బుడుగుపాలెం గ్రామానికి చెందిన గిడుగు అనిమిరెడ్డి (40) నాలుగు రోజుల క్రితం గ్రామం నుంచి 30 మంది కూలీలతో కలిసి పనుల కోసం జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు వద్దకు వచ్చారు. కర్నూలుకు చెందిన గుత్తేదారులు వీరిని పనుల కోసం అక్కడి నుంచి తీసుకువచ్చినట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం తాయమ్మ మిట్ట వద్ద చెట్టుకు అనిమిరెడ్డి మృతదేహం వేలాడుతూ కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. భార్య రాములక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

Date : 01/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

సాక్షి

# అత్తకు సేవలు చేయలేక కోడలు ఆత్మహత్య



గంగాభవాని

పాయకరావుపేట : పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన మహిళ అత్తకు సేవలు చేయలేక పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ జె.గోవిందరావు తెలిపారు. వివరాలు. ముస్లిం వీధికి చెందిన ఎం.గంగాభవాని(52) అత్త వెంకటలక్ష్మికి పదేళ్ల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకుంది. నాలుగు రోజుల నుంచి అత్తకు అనారోగ్యం తిరగబెట్టింది. దీంతో సేవలు చేయలేక మనస్థాపానికి గురైన గంగాభవాని గురువారం రాత్రి గడ్డిమందు తాగేసింది. చికిత్స కోసం తుని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆమె మరణించినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతురాలి కుమారుడు ఎం.బుల్లిస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

Date: 01/04/2023, Edition: Anakapalle

ఈనాడు
epaper.eenadu.net

# మూడు నెలల కిందటొచ్చి.. మృత్యుఒడికి..

## కార్మికుడి మృతితో బంగారమ్మపాలెంలో విషాదం



వెంకటేష్ (పాత్ర చిత్రం)

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మా సిటీలోని యూజియా స్టెరిలెస్ ఫార్మా కంపెనీలో ఉమ్మిడి వెంకటేష్ (30) అనే కార్మికుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. దీంతో అతడి స్వగ్రామమైన ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో విషాదం అలుముకుంది. మూడు నెలల కిందట వెంకటేష్ హైదరాబాద్ నుంచి వచ్చి యూజియా పరిశ్రమలో చేరాడు. ప్రమాదంలో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద సంఖ్యలో గాజువాకలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి వెళ్లారు. భార్య, ఇద్దరు ఆడపిల్లలతో వెంకటేష్ అగనంపూడిలో నివాసం ఉంటుండగా.. తల్లి, సోదరుడు బంగారమ్మపాలెంలో ఉంటున్నారు.

# గడ్డిమందు తాగి వివాహిత ఆత్మహత్య

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అత్తకి సపర్యలు చేయలేక విసిగిపోయిన ఓ కోడలు ఆత్మహత్యకు పాల్పడింది. ఏఎస్సై గోవిందరావు కథనం ప్రకారం.. పేట పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన ఎం.గంగాభవాని (52) ఆత్మహత్య చేసుకుంది. ఆమె అత్త వెంకటలక్ష్మి పదేళ్ల కిందట గుండెకు శస్త్రచికిత్స చేయించుకుంది. అప్పట్నుంచి ఆమెకు భవాని సేవలు చేస్తోంది. నాలుగు రోజులుగా అత్తకు అనారోగ్యం ఎక్కువ కావడంతో సేవలు చేయలేక చిరాకుతో గురువారం రాత్రి గడ్డిమందు తాగేసింది. ఆమెను చికిత్స నిమిత్తం తుని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం చనిపోయిందని ఏఎస్సై చెప్పారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA

సాక్షి

# గుండెపోటుతో కార్మికుడి మృతి

- పరిహారం కోసం ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

పరవాడ: జేఎస్ ఫార్మాసిటీలోని యుజియా స్టెరైల్స్ పరిశ్రమలో విధి నిర్వహణలో ఉన్న కార్మికుడు శుక్రవారం ఉదయం గుండె నొప్పి రావడంతో కుప్పకూలి పోయాడు. ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పరవాడ సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు అందించిన వివరాలు.. ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలేనికి చెందిన ఉమ్మిడి వెంకటేష్ (32) యుజియా స్టెరైల్స్ పరిశ్రమలో పని చేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం పరిశ్రమ వద్దకు వచ్చాడు. ఇంతలో ఆరోగ్యం బాగా లేదని క్యాంటీన్‌లో కాసేపు కూర్చుని ఉండగా తోటి కార్మికులు వెంకటేష్‌కు సపర్యలు చేశారు. అనంతరం విధులకు వెళుతుండగా ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. వెంటనే అంబులెన్స్‌లో వన్‌ప్లస్ ఆస్పత్రిలో



షీలానగర్ కిమ్స్ ఐకాన్ వద్ద రోదిస్తున్న మృతుని భార్య, బంధువులు (ఇన్‌సెట్) మృతుడు వెంకటేష్ (ఫైల్)



ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం మరో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో వెంకటేష్ మృతి చెందాడు. మృతుడికి భార్య, 4, 6 సంవత్సరాల వయసున్న ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వెంకటేష్ మృతదేహాన్ని షీలానగర్ కిమ్స్ ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సీఐ ఈశ్వరరావు చెప్పారు.

### రూ.కోటి చెల్లించాలి

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుడు వెంకటేష్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

### మృతుడి బంధువుల ఆందోళన

అక్కిరెడ్డిపాలెం: మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, గ్రామస్తులు హాస్పిటల్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. నష్టపరిహారంతో పాటు మృతుని భార్యకు కంపెనీలో ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఆస్పత్రి వద్దకు కంపెనీ ప్రతినిధులు చేరుకొని కుటుంబ సభ్యులతో రాత్రి వరకు చర్చలు జరుపుతున్నారు. ఎటువంటి ఆందోళనకర సంఘటనలు జరగకుండా గాజువాక ఎస్ఐ కొల్లి సతీష్, పరవాడ ఎస్ఐ తేజేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టారు.

Date: 01/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# అనుమానాస్పదస్థితిలో ఫార్మా ఉద్యోగి మృతి

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని ఏపీఐఐసీ ఫేజ్-3లోని యూజియా స్టెరిలెస్ కంపెనీలో శుక్రవారం ఓ ఉద్యోగి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక సీఐ ఈశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన ఉమ్మిడి వెంకటేష్(30) గత మూడు నెలలుగా యూజియా స్టెరిలెస్ పరిశ్రమలోని ప్రొడక్షన్ బ్లాకులో అసిస్టెంట్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. రోజూవారిలాగే శుక్రవారం ఉదయం 9 గంటలకు విధులకు హాజరయ్యాడు. కంపెనీ క్యాంటీన్ వద్ద కూర్చొని ఛాతిలో నొప్పి వస్తోందని తోటి ఉద్యోగి సుంకర వెంకటేశ్‌కు చెప్పాడు. వెంటనే అతనికి కంపెనీలోనే ప్రాథమిక వైద్యం అందించిన తర్వాత కొంతసేపటికి తేరుకుని ఆరోగ్యం బాగానే ఉందని చెప్పాడు. మరలా 10 గంటల సమయంలో ఛాతిలో నొప్పి వస్తోందని చెప్పి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే చికిత్స కోసం కూర్మన్నపాలెంలో ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం షీలానగర్‌లోని మరో ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 గంటలకు మృతి చెందాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు. వెంకటేశ్ మృతికి అనారోగ్యమే కారణమా లేక రసాయన వాయువులు పీల్చడం ద్వారా మరణించాడా అనే విషయం పోస్టుమార్టం నివేదికలో తెలుస్తుందన్నారు. మృతుడికి భార్య జ్యోతి, కుమార్తెలు గ్రీష్మ(6), సహస్ర సుహాసి(4) ఉన్నారు. వెంకటేశ్ కుటుంబానికి కంపెనీ యాజమాన్యం వెంటనే రూ.1 కోటి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఆసుపత్రి ఎదుట మృతదేహంతో మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. పలు దఫాలు కంపెనీ ప్రతినిధులు వీరితో పరిహారం విషయమై చర్చలు జరిపారు. రాత్రి 9 గంటలైనా కొలిక్కి రాకపోవడంతో ఆందోళన కొనసాగించారు.



వెంకటేశ్
(పాతచిత్రం)



ఆసుపత్రి ఎదుట మృతుడి కుటుంబికుల ఆందోళన

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మా సిటీలోని యూజియా స్టెరిలెస్ కంపెనీలో అస్వస్థతకు గురై మృతిచెందిన వెంకటేశ్ కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కంపెనీ ఎదుట ఆయన నిరసన తెలిపి విలేకర్లతో మాట్లాడుతూ కంపెనీలో రసాయన వాయువులు పీల్చడం వలనే అస్వస్థతకు గురై వెంకటేశ్ మృతి చెందాడని ఆరోపించారు. మృతుడి భార్యకు పరిహారం చెల్లించడంతో పాటు శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. జరిగిన ఘటనను కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచడం సరికాదన్నారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు సమగ్ర విచారణ చేసి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

Date : 01/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# అస్వస్థతతో ఫార్మా ఉద్యోగి మృతి

- యూజియా పరిశ్రమలో ఘటన
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



వెంకటేశ్ (ఫైల్)

పరవాడ, మార్చి 31: ఫార్మాసిటీలోని యూజియా స్టెరిలైస్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలో ఉద్యోగి శుక్రవారం అస్వస్థత గురై మృతి చెందారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు అందించిన వివరాలిలా ఉన్నాయి.

ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన ఉమ్మిడి వెంకటేశ్ (32) యూజియా పరిశ్రమలో ప్రొడక్షన్ బ్లాక్ వద్ద అసిస్టెంట్ టెక్నిషియన్‌గా ఈ ఏడాది జనవరి నుంచి పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం విధులకు హాజరైన ఆయన, ఉదయం 9 గంటల సమయంలో డ్యూటీ దుస్తులు వేసుకునే క్రమంలో ఛాతిలో నొప్పి రావడంతో తీవ్ర అస్థస్వతకు గురయ్యాడు. వెంటనే తోటి ఉద్యోగి పరిశ్రమకు చెందిన వైద్యుడికి సమాచారం ఇవ్వడంతో వెంకటేశ్‌కు ప్రథమ చికిత్స చేసి కాసేపు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనంతరం 10 గంటలకు వెంకటేశ్ విధులకు హాజరయ్యేందుకు ఉపక్రమించగా మరోసారి ఛాతి నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే తోటి ఉద్యోగులు తొలుత కూర్మన్నపాలెంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు నగరంలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స అందజేశారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 గంటల సమయంలో వెంకటేశ్ మృతి చెందాడు. అతనికి భార్య జ్యోతి, ఇద్దరి కుమార్తెలు ఉన్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా వుంటే పరిశ్రమ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీఐ ఈశ్వరరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కాగా, మృతిని కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

Date: 01/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT),
Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# చలో ఢిల్లీని జయప్రదం చేయండి



కరపత్రాలను పంచుతున్న సీఐటీయూ నాయకులు

కశింకోట : కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ ఈ నెల 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా సీఐటీయూ జిల్లా నాయకుడు దాకారపు శ్రీనివాసరావు కోరారు. మండలంలోని తేగాడ గ్రామంలో శుక్రవారం చలో ఢిల్లీ కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

Date: 01/04/2023, Edition: Anakapalle (Anakapalle District), Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# పేటలో అంబేడ్కర్ సందేశ్ యాత్ర

పాయకరావుపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల హక్కులను కాలరాస్తున్నాయని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణస్వరూప్ ఆరోపించారు. అంబేడ్కర్ సందేశ్ యాత్రలో భాగంగా పాయకరావుపేట నుంచి తుని వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వైకాపా పాలనలో ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. దాసరి అన్నపూర్ణ, దువ్వాడ దావీదు, సూరిబాబు, లక్ష్మి, నూకరాజు, నాగబాబు, అప్పారావుయాదవ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Date : 01/04/2023
EditionName : ANDHRA PRADESH( ANAKAPALLI )
PageNo :

సాక్షి

# చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

మునగపాక : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు కోరారు. మునగపాక పీఏసీఎస్ ఆవరణలో ప్రధాని మోడీ ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలు అమలుకావడం లేదన్నారు. అలాగే రైతులకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు చలో ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు పార్వతి, కార్మికులు పద్మ, కుమారి, సత్యనారాయణ పాల్గొన్నారు.




మునగపాకలో ప్రదర్శన చేస్తున్న దృశ్యం

Date: 01/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



ఎన్టీపీసీ వద్ద కార్మికులతో కలిసి చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరిస్తున్న గనిశెట్టి

పరవాడ: కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 5న నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ కోరారు. సింహాద్రి ఎన్టీపీసీ మెయిన్‌గేటు వద్ద చలో ఢిల్లీ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఎన్టీపీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాదిగా రైతు, కార్మికులు, రైతు కూలీలు తరలివచ్చి విజయవంతం చేయాలని గనిశెట్టి పిలుపునిచ్చారు.

ఈనాడు
epaper.eenadu.net

# సమస్యలు పరిష్కరించని ప్రజావేదిక ఎందుకు?



అధికారులను నిలదీస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి

**కోటవురట్ల, న్యూస్‌టుడే:** ఉపాధి హామీ పథకంలో ఎదురైన సమస్యలు పరిష్కరించకపోతే సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎందుకు నిర్వహిస్తున్నారని జడ్పీటీసీ సభ్యురాల ఉమాదేవి అధికారులను నిలదీశారు. కోటవురట్ల మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజా వేదిక జరిగింది. డ్వామా ఏపీడీ రోజారమణి, ఉపాధి హామీ పథకం అధికారులు హాజరయ్యారు. 2020-21లో సుమారు రూ.15 కోట్లతో చేసిన పనుల్లో జరిగిన అవకతవకలపై చర్చించారు. కోటవురట్లలో రహదారికి ఇరువైపులా, సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాటిన మొక్కలు లేవని, పి.కొత్తపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణాల్లో అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. పి.వెంకటలక్ష్మి, లక్ష్మణరావు మస్తర్లలో సంతకాలు, వేలిముద్రలు లేకపోయినా వేతనాలు మంజూరు చేశారన్నారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదని జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి పేర్కొన్నారు. ఏపీడీ మాట్లాడుతూ.. రైతులకు, కూలీలకు ఉపయోగపడే పనులు చేయించాలన్నారు. డీపీఓ నిర్మలాదేవి, తహసీల్దార్ జానకమ్మ, ఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**రాంబిల్లి:** ఉపాధి హామీ పథకంలో చేసిన ప్రతి పనిని తనిఖీ బృందాలు పరిశీలించాలని జడ్పీటీసీ సభ్యుడు దూళి నాగరాజు కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని 28 పంచాయతీల్లో 2021-22 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మొత్తం 114 పనులకు సంబంధించి శనివారం నుంచి తనిఖీలు జరుగుతాయన్నారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు

పరవాడ, న్యూస్‌టుడే: ఫార్మా సంస్థల్లో భద్రతా ప్రమాణాలను పక్కాగా అమలు చేయాలని ఏపీ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.చంద్రశేఖర్ వర్మ అన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలోని ఎంఎఎస్ఆర్ఎం భవనం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రతా నిర్వహణలో ఆధునిక సాంకేతికతను జోడించాలన్నారు. పనిలో ఏకాగ్రతను పాటిస్తూ భద్రతా లోపాలను అధిగమించాలని ఉత్పత్తిని సాధించాలన్నారు. పారిశ్రామిక భద్రతపై కృత్రిమ మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా పొందుపరచాలో వివరించారు. జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కంపెనీల ఉద్యోగులు, కార్మికులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనసుతో పనిచేయాలన్నారు. అనంతరం భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం భద్రత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఎఎస్ఆర్ఎం అధ్యక్షుడు శివరామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి జెట్టి సుబ్బారావు, కంపెనీల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు



చంద్రశేఖర్‌వర్మను సత్కరిస్తున్న ఎంఎఎస్ఆర్ఎం ప్రతినిధులు

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( ANAKAPALLI ) PageNo :

సాక్షి

# నేర నియంత్రణపై దృష్టి పెట్టండి

దొండపర్తి: నగరంలో క్రైం రేట్ మరింత తగ్గే విధంగా పనితీరు ప్రదర్శించాలని నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. పోలీస్ సమావేశ మందిరంలో శుక్రవారం నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్ల పనితీరును సీపీ పరిశీలించారు. క్రైం, ట్రాఫిక్ విభాగాలపై సమీక్షించారు. పెండింగ్ కేసులపై దృష్టి పెట్టాలని, వాటిని సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలను తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్లకు సీనియర్ అధికారుల సందర్శనపై ఆరా తీశారు. సైబర్ క్రైం వారియర్స్ శిక్షణపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. మహారాణిపేట ప్రాంతం రామజోగిపేటలో మూడు అంతస్తుల భవనం కూలిన ఘటనలో వెంటనే స్పందించి ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించిన పోలీస్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడ్, డీసీపీ(క్రైం) జి.నాగన్న, డీసీపీ-2 కె.ఆనందరెడ్డి, ఏడీసీపీల నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్**

ఈనాడు
epaper.eenadu.net

# ఏపీ ఐకాస ఉద్యమంలోకి ఉపాధ్యాయులు

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతి చేపట్టిన ఉద్యమ కార్యాచరణలోకి ఉపాధ్యాయులు అడుగు పెట్టనున్నారు. ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఐకాస అమరావతి చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆందోళనల్లో పాల్గొనాలని విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ఏపీ ప్రధానోపాధ్యాయ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. ఏపీ ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ఓంకార్ యాదవ్ విలేకరులతో మాట్లాడారు. ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు, తదితరాల కారణాల వల్ల ఉపాధ్యాయులు ఏపీ ఐకాస ఉద్యమంలో ఇప్పటివరకు పాల్గొనలేదని, ఇకపై వీరూ భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. గత పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ జరిగిందని పలువురు ఉపాధ్యాయులను తహసీల్దార్ల కార్యాలయాల్లో కూర్చోబెట్టాలని ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించాలని డిమాండుచేశారు. దీనిపై విచారణ పూర్తికాలేదని, మరి దోషులుగా ఎలా చిత్రీకరిస్తారని ఆయన ప్రశ్నించారు.

**ఏఐఆర్ఎఫ్ ఆందోళనకు బొప్పరాజు సంఘీభావం**

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రైల్వే సహా కేంద్రప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమానికి తాము పూర్తి సంఘీబావం తెలుపుతున్నట్లు ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చెప్పారు. రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీ అనంతరం యూనియన్ కార్యాలయంలో జరిగిన సభలో ఆలిండియా రైల్వేమెన్ ఫెడరేషన్ (ఏఐఆర్ఎఫ్), ఇతర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo :

సాక్షి




కేంద్రం తెచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేసుకొనే వీలు

తద్వారా ఫోన్‌లోని డేటా దుర్వినియోగం కాకుండా నియంత్రించే అవకాశం

పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు ఏ దశలో ఉందో కూడా తెలుసుకోవచ్చు

ఫోన్ దొరికాక అన్‌బ్లాక్ చేసుకొనే వెసులుబాటు

తెలుగు రాష్ట్రాల్లో అందుబాటులోకి వచ్చిన సేవలు

# ఫోన్ పోయిందా ఇలా చేయండి

సాక్షి, హైదరాబాద్: మీ ఫోన్ ఈమధ్యే చోరీకి గురైందా? లేక ఎక్కడైనా పోగొట్టుకున్నారా? అందులోని డేటా దుర్వినియోగం కావొచ్చని ఆందోళన చెందుతున్నారా? ఇకపై మీకు ఆ భయం అక్కర్లేదు. ఎందుకంటే.. ఆ ముప్పు నుంచి మనల్ని బయటపడేసేందుకు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని సాయంతో పోయిన లేదా చోరీకి గురైన ఫోన్‌ను ఇతరులు వాడకుండా మీరు బ్లాక్ చేయొచ్చు.

## ఎలా ఉపయోగించాలంటే..

- మనం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సీఈఐఆర్ పోర్టల్‌లోకి వెళ్లి దాన్ని బ్లాక్ చేయవచ్చు. అంటే మన ఫోన్ ఇతరుల చేతుల్లోకి వెళ్లినా అది పనిచేయకుండా మనం నియంత్రించవచ్చన్న మాట. దీంతోపాటు పోగొట్టుకున్న ఫోన్‌కు సంబంధించి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అదేవిధంగా ఫోన్ దొరికాక అన్‌బ్లాక్ సైతం చేసుకోవచ్చు. అయితే ఈ సేవలు పొందాలంటే ముందుగా కొన్ని వివరాలు తెలియజేయాలి. మీ మొబైల్ నంబర్, ఐఎంఈఐ నంబర్, మొబైల్ కొనుగోలు చేసిన ఇన్‌వాయిస్‌తోపాటు మీ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాపీని సీఈఐఆర్ పోర్టల్‌లో జత చేయాలి. వివరాలన్నీ అప్‌లోడ్ చేస్తే సీఈఐఆర్ సెంట్రల్ డేటాబేస్‌లో అప్పటికే నమోదై ఉన్న సదరు ఫోన్ పనిచేయకుండా బ్లాక్ లిస్ట్‌లో పెడతారు. మన ఫిర్యాదు స్థితిని తెలుసుకొనే ఆప్షన్ సైతం ఈ పోర్టల్‌లో ఉంది.

### మార్చి 15 నుంచి అమల్లోకి..

- వాస్తవానికి సీఈఐఆర్ సేవలను కేంద్ర ప్రభుత్వం 2019 చివర్లోనే ప్రయోగాత్మకంగా అమల్లోకి తెచ్చింది. తొలుత కొన్ని రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి అక్కడ విజయవంతం అయ్యాక దశలవారీగా అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తూ వస్తోంది. మార్చి 15 నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోనూ సీఈఐఆర్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ వెల్లడించింది. మార్చి 15 తర్వాత పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లకు సంబంధించి ఈ సేవలను వినియోగించుకోవచ్చు.

Date: 01/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 14
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# హాజరుకావాలని ఆదేశిస్తేనే అమలు చేస్తారా?

- కోర్టు ఆదేశాల అమల్లో అధికారుల నిర్లక్ష్యం
- ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి జైలుకు పంపాలి
- హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు
- కోర్టుధిక్కరణ కేసులో హాజరైన సీనియర్ ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య, వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ బాబ్జీ

**ఈనాడు, అమరావతి:** న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోతే ఏమౌతుందిలే అనే నిర్లక్ష్య ధోరణి అధికారుల్లో కనిపిస్తోందని హైకోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలిస్తేనే ఉత్తర్వులను అమలు చేస్తున్నారని పేర్కొంది. అధికారుల తీరు దురదృష్టకరమంది. హైకోర్టులో ప్రత్యేక సెల్(విభాగం) ఏర్పాటు చేసి కోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులను జైలుకు పంపాల్సిన అవసరం ఉందని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కేసులో శుక్రవారం విచారణకు హాజరైన సీనియర్ ఐఏఎస్ అధికారి, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, వైద్య విద్య పూర్వ డైరెక్టర్/ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపకులపతి కె.బాబ్జీ, విజయవాడ ప్రభుత్వ దంత వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపల్ టి.మురళీమోహన్‌లను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయస్థానం ఆదేశించినప్పటికీ.. 2018 నుంచి ఓ మహిళకు జీతం చెల్లించక పోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేసింది. జీతం చెల్లించకపోతే ఆ మహిళ ఏవిధంగా జీవనం సాగిస్తుందని అధికారులను ప్రశ్నించింది. హెచ్ఆర్ఏ, డీఏతో కలిపి చెల్లించేదాన్నే జీతం అంటారని, వాటిని మినహాయించి చెల్లించడం ఏమిటని ప్రశ్నించింది. ఆమె దాఖలు చేసిన అఫిడవిట్‌పై తిరుగు సమాధానం(రిప్లై) ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తూ విచారణను ఏప్రిల్ 28కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎం.గంగారావు, జస్టిస్ దుప్పల వెంకటరమణతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలిచ్చింది.



■ విజయవాడ దంత వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్(ఒప్పంద) గా పనిచేస్తున్న తనకు హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కొన్నేళ్లుగా జీతం చెల్లించకపోవడంపై టి.సుజాత 2018లో హైకోర్టులో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ పూర్వ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, వైద్య విద్య పూర్వ డైరెక్టర్ కె.బాబ్జీ, విజయవాడ ప్రభుత్వ దంత వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపల్ టి.మురళీమోహన్ శుక్రవారం విచారణకు హాజరు అయ్యారు. వారి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు రూ.14 లక్షలు ఇటీవల పిటిషనర్‌కు చెల్లించామన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది ముదిరాజ్ శ్రీనివాసరావు వాదనలు వినిపిస్తూ.. కేవలం జీతం మాత్రమే చెల్లించారని, డీఏ, హెచ్ఆర్ఏ కింద రూ.8లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. ఆ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీతం అంటే హెచ్ఆర్ఏ, డీఏతో కలిపి అని గుర్తుచేసింది.

## హైకోర్టుకు హాజరైన పూర్వ డీజీపీ గౌతమ్ సవాంగ్, హోంశాఖ పూర్వ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్

**ఈనాడు, అమరావతి:** కోర్టు ధిక్కరణ కేసులో పూర్వ డీజీపీ, ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్, హోంశాఖ పూర్వ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శుక్రవారం హైకోర్టుకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావు వ్యాజ్యంపై విచారణ జరిపారు. ఓ పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు పదోన్నతి కల్పించే విషయంలో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించలేదని ఆక్షేపించారు. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను సానుకూల దృక్పథంతో అర్థం చేసుకోలేదన్నారు. అధికారుల తరఫు న్యాయవాది కిశోర్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. ఏసీఆర్(వార్షిక రహస్య నివేదిక)ను పరిగణనలోకి తీసుకొని పదోన్నతి కల్పించలేదన్నారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ వేశామన్నారు. దానిపై తిరుగు సమాధానం(రిప్లై) వేయాలని పిటిషనర్‌కు సూచించిన న్యాయమూర్తి.. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కి వాయిదా వేశారు. అధికారులకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చారు.

■ విజయనగరం జిల్లా పోలీసు శిక్షణ కళాశాలలో పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సీహెచ్ రాజశేఖర్‌కు 1999లో జారీ చేసిన జీవో 257 ప్రకారం పదోన్నతి కల్పించే వ్యవహారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని 2019 సెప్టెంబర్ 24న హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఆ ఉత్తర్వులను అమలు చేయకపోవడంలో రాజశేఖర్ కోర్టు ధిక్కరణ వ్యాజ్యం వేశారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో శుక్రవారం విచారణకు పూర్వ డీజీపీ గౌతమ్ సవాంగ్, హోంశాఖ పూర్వ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ హాజరు అయ్యారు. ఇదే కేసులో గత విచారణకు డీజీపీ రాజేంద్రనాథరెడ్డి హాజరు అయిన విషయం తెలిసిందే.



ఈనాడు
epaper.eenadu.net

### భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై

# వైకాపా దాడి

- రాళ్లు, కర్రలతో బీభత్సం
- కొందరిని ఈడ్చుకుంటూ వెళ్లి మరీ దాడి
- భాజపా కార్యకర్తలు అడ్డుకోవడంతో తప్పిన ప్రమాదం
- సత్యకుమార్ పీఏ కశయ్య యాదవ్, దళిత నాయకుడు సురేష్‌కు గాయాలు
- అధికారపక్ష నాయకులను నియంత్రించని పోలీసులు
- వైకాపా ఎంపీ అనుచరులే దాడి చేశారు..
- ముఖ్యమంత్రి జగన్‌దే పథక రచన.. భాజపా ఆరోపణ

**ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే- తుళ్లూరు గ్రామీణం:** అమరావతి రాజధాని ఉద్యమం 1200 రోజులకు చేరుకున్న రోజున వైకాపా నాయకులు శుక్రవారం మందడం సమీపంలో బీభత్సం సృష్టించారు. రాజధాని రైతు ఉద్యమానికి సంఘీభావం తెలియజేసి తిరిగి వస్తున్న భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనశ్రేణిపై వైకాపా కార్యకర్తలు, నాయకులు రాళ్లు, కర్రలతో దాడి చేశారు. పదుల సంఖ్యలో అక్కడ ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించగా.. వైకాపా కార్యకర్తలు విధ్వంసకాండ సృష్టించారు. సత్యకుమార్ వ్యక్తిగత సహాయకుడు, భాజపా కార్యకర్త కశయ్య యాదవ్‌ను తీవ్రంగా కొట్టారు. చేతులు పట్టుకుని ఈడ్చుకెళ్లారు. భాజపా దళిత నాయకుడు పణతల సురేష్‌తో మరికొందరు కార్యకర్తలనూ కొట్టారు. ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. (మిగతా 3లో)



సత్యకుమార్



దాడిలో పగిలిన కారు అద్దం.. తమపై విసిరిన రాయిని చూపుతున్న భాజపా దళిత నాయకుడు సురేష్



సీడ్ యాక్సెస్ రోడ్డు మలుపులో మూడు రాజధానుల శిబిరం వద్ద భాజపా నాయకుల వాహనశ్రేణికి అడ్డుపడుతున్న వైకాపా కార్యకర్తలు

ఈనాడు
epaper.eenadu.net






# భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై వైకాపా దాడి



## పక్కా ప్రణాళికతోనే దాడి: చంద్రబాబు

## వైకాపా దారాగిరీకి పరాకాష్ఠ: పవన్

## నేడు నిరసనలు: సోము వీర్రాజు

## పెద్ద ప్రమాదాన్ని నిలువరించాం: అదనపు ఎస్పీ పులిపాటి అనిల్

# దాడి ప్లాన్ జగన్‌దే

- తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆదేశాలు
- ఘటన వెనుక వైకాపా ఎంపీ నందిగం సురేశ్
- భాజపా జాతీయ కార్యదర్శి సత్యకుమార్



# Fast-track spl courts hit speed bump in Andhra

## Pendency Jumps To More Than Double Of Nat'l Avg

**Srikanth.Aluri**
@timesgroup.com

**Vijayawada:** Fast-track special courts (FTSC), set up across the country to tackle mostly the cases of rape and those under Protection of Children from Sexual Offences (Pocso) Act, are not fast enough in Andhra Pradesh.

Data given by the Union law ministry to Parliament shows that the growth in pendency of cases in FTSCs across the country is pegged at 40% over the last three years. In Andhra Pradesh pendency has spiked by 84%.

The number of pending cases before FTSCs in the year 2020 stood at 3,980 in the state. This rose to 7,328 by the end of 2022.

A senior official of the Andhra Pradesh high court said that the state government has set up regular courts for disposal of Pocso cases and the data given in Parliament might not give a complete picture of the disposal. Nevertheless, the fact remains that the pendency of cases before the functional FTCSs has shot up to more than double the national average.

Data shows that Andhra Pradesh had 14 FTSCs by the end of 2022. The state also set up 13 regular courts for Pocso and rape cases.

Sources in Andhra Pradesh high court said that disposal took a hit in 2020 and 2021 because of Covid-19 pandemic, but it is now back on track.

▶ Continued on P4

### DATA SHARED BY LAW MIN

- Total cases pending before FTSCs across the country in 2020 | **1,58,843**
- Pending cases in 2022 | **1,98,208**



- Pendency in FTSCs has gone up by **40%** across the country
- Pendency before FTSCs gone up by **84%** in Andhra Pradesh
- FTSCs are mandated to dispose **165** cases annually
- A time limit of two months each for investigation and trial is prescribed under Pocso Act
- Union government proposed to set up **1,023** FTSCs across the country but only **768** are operational by the end of 2022
- Of these, **418** are exclusively for POCSO cases
- Andhra Pradesh drafted a special legislation - Disha Act — after Hyderabad gang rape incident for disposal of sexual offences against women within seven days
- The legislation is yet to see the light as the Union government has not approved it owing to conflicts with the provisions of CrPC

# Victims turn hostile over delay in trial and compensation payment

▶ **From P 1**

The data given by the Union government also suggests that the number of cases have gone up from 296 in 2021 to 1,511 in 2022.

N Rammohan from NGO Help, who is working for rehabilitation of trafficked women and victims of sexual offences, said that though the law mandates to complete investigation and trial in a time-bound manner, it is not happening on the ground.

In several cases, delays in trial and paying compensation, has led to victims turning hostile and the cases going into cold storage. "It is the responsibility of the prosecution to produce witnesses and victims promptly following the schedule given by the trial court.

In the absence of coordination between investigators and prosecution, courts are often becoming helpless in disposal of cases," he said.

While the number of cases pending before the FTSCs in 2021 stood at 5,483, victims received compensation from the women and child welfare department in only 52 cases.

As many as 381 applications are pending with the government for compensation while many other victims do not even know about their legal entitlements, said Rammohan. Already traumatised victims often compromise with the accused for their family esteem and skip appearances in courts, he observed.

Advocate Sunkara Rajendra Prasad observed that in a majority of the cases under Pocso Act, the accused are either relatives or acquaintances of survivors.

In such cases, victims and witnesses turn hostile by the time the case reaches the trial stage. Another reason for pendency before special POCSO courts is failure of the prosecution to produce witnesses in court in accordance with the schedule, he said.

ఈనాడు
epaper.eenadu.net

# అక్కరకు రాని నిర్భయ నిధి

పదకొండేళ్ల క్రితం దేశ రాజధాని దిల్లీలో కదులుతున్న బస్సులో పారామెడికల్ విద్యార్థిని నిర్భయపై నరరూప రాక్షస మూక సాగించిన పైశాచికత్వం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఆనాటి ఘోరకలి దేశీయంగా మహిళల భద్రతపై తీవ్రమైన సందేహాలు రేకెత్తించింది. ఆ దారుణ ఘటనపై ఎల్లెడలా ఆందోళనలు మిన్నంటిన దరిమిలా అప్పటి కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. మహిళలపై లైంగిక దాడులకు సంబంధించిన చట్టాలను పటిష్ఠం చేయడం, వేగంగా కేసుల విచారణ వంటి వాటిపై సిఫార్సులకు జస్టిస్ జేఎస్ వర్మ కమిటీని కొలువుతీర్చింది. అనంతర కాలంలో చట్టాలను పదును తేల్చింది. మహిళల భద్రత కోసం 2013లో నిర్భయ నిధిని సైతం తెరపైకి తెచ్చింది. ఇది పూర్తిస్థాయిలో వినియోగం కాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



> భారత్‌లో మహిళలపై దాష్టీకాలు అంతకంతకు అధికమవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వారి భద్రత కోసం ప్రభుత్వాలెన్ని ప్రకటనలు చేస్తున్నా, క్షేత్రస్థాయిలో అవి నీరుగారిపోతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో 'నిర్భయ' ఘటన తరవాత ఏర్పాటుచేసిన ప్రత్యేక నిధి సైతం సక్రమంగా వినియోగం కావడంలేదు. స్త్రీలపై నేరాలకు సంబంధించిన కేసులూ ఒక పట్టాన కొలిక్కి రావడంలేదు.

## కేసుల మేట

మహిళల భద్రత కోసం నగరాల్లో నిఘా కెమెరాల ఏర్పాటు, ఫోరెన్సిక్ పరికరాల కొనుగోలు, భద్రతా పరికరాల తయారీ, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు తదితరాల కోసం నిర్భయ నిధిని వినియోగిస్తున్నారు. కేంద్ర హోంశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ వంటి పది మంత్రిత్వ శాఖలు, విభాగాలు నిర్భయ నిధులకు సంబంధించిన ప్రాజెక్టులను చేపడుతున్నాయి. గ్రామీణ భారతంలోనూ మహిళల భద్రత, ఉద్యోగ, ఉపాధి శిక్షణ కోసం ఆ నిధులను వెచ్చించాలని తాజాగా పార్లమెంటరీ స్థాయీసంఘం సూచించింది. స్త్రీలు పోలీసు ఉద్యోగాలు సాధించేందుకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. వాస్తవానికి నిరుడు ఇదే సంఘం నిర్భయ నిధి అరకొర వ్యయంపై ధ్వజమెత్తింది. కేంద్రం లెక్కల మేరకు నిర్భయ నిధి కింద 38 ప్రాజెక్టులకు రూ.9,228 కోట్లు ప్రతిపాదించారు. అందులో భాగంగా ఇప్పటిదాకా రూ.6,712 కోట్లు ప్రత్యేకించారు. వాటిలో రూ.4,740 కోట్లే విడుదల చేశారు. ముప్పై శాతానికి పైగా నిధులు వినియోగానికి నోచుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అన్ని మంత్రిత్వ శాఖల్లో నిర్భయ నిధుల వినియోగం తక్కువగానే ఉంది. దేశీయంగా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడింట రెండొంతుల కన్నా తక్కువ నిధులే వ్యయం చేశాయని గతంలో విశ్లేషణలు వెలువడ్డాయి. సంబంధిత శాఖల నుంచి ఆయా ప్రాజెక్టులకు అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం, కఠినమైన నిబంధనలు, కొవిడ్ పరిస్థితులు తదితరాలు నిర్భయ నిధి పూర్తిస్థాయి వినియోగానికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో నిధుల దుర్వినియోగమూ యథేచ్ఛగా సాగుతోంది. మహారాష్ట్రలో మహిళల రక్షణ కోసం కొనుగోలు చేసిన వాహనాలను ఏక్‌నాథ్ శిందే సర్కారు అధికార పక్ష నాయకుల భద్రతకు వినియోగించడంపై నిరుడు గగ్గోలు రేగింది. అంతకు ముందు ఝార్ఖండ్ ప్రభుత్వం రహదారి భద్రత ప్రాజెక్టులకు నిర్భయ నిధులను కేటాయించింది. దేశీయంగా మహిళల భద్రతకు పెను సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో సంబంధిత నిధిని పూర్తిస్థాయిలో సమర్థంగా వ్యయం చేయడం తప్పనిసరి.

మహిళలపై లైంగిక దాడులకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును, కోర్టులో ఛార్జిషీటు దాఖలును అరవై రోజుల్లో పూర్తిచేయాలి. కేసు విచారణను సైతం రెండు నెలల్లో ముగించాలి. ఇది సక్రమంగా అమలవుతున్న దాఖలాలు కనిపించవు. కేవలం 32శాతం కేసుల్లోనే దర్యాప్తు 60 రోజుల్లో పూర్తవుతున్నట్లు గతంలో పరిశీలనలు వెల్లడించాయి. మహిళల మీద హింసాత్మక, ఇతర నేరాలపై జిల్లా, దిగువ న్యాయస్థానాల్లో 36 లక్షలు, హైకోర్టుల్లో మూడు లక్షల పైచిలుకు కేసులు పెండింగులో ఉన్నట్లు అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మరోవైపు 2016-20 మధ్య కాలంలో భారత్‌లో లైంగిక నేరాల నుంచి చిన్నపిల్లల పరిరక్షణ చట్టం (పోక్సో) కేసులు 30శాతానికి పైగా ఎగబాకాయి. పోక్సో కేసుల్లో 94శాతానికి పైగా పెండింగులో ఉన్నాయి. కీచక మూకకు సకాలంలో సరైన శిక్షలు కొరవడటం మహిళల భద్రతను మరింత ప్రమాదంలోకి నెడుతోంది. నిర్భయ నిధులతో దేశవ్యాప్తంగా రూ.767 కోట్లతో వెయ్యికి పైగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. చాలా రాష్ట్రాలు ఈ నిధులను సక్రమంగా వినియోగించుకోవడంలేదని పరిశీలనలు చెబుతున్నాయి.

## అరకొర సిబ్బంది

స్త్రీలపై దాష్టీకాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో లోపాలు, అభియోగపత్రాల నమోదులో లొసుగుల వల్లా పెద్ద సంఖ్యలో నేరగాళ్లు నిక్షేపంగా బయటపడుతున్నారు. ఫలితంగా మహిళల భద్రత మరింత ప్రమాదంలోకి జారుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇలా ప్రతి వంద కేసుల్లో తొంభైకి పైగా వీగిపోతున్నట్లు గతంలో కథనాలు వెలువడ్డాయి. దేశీయంగా ప్రతి లక్ష జనాభాకు సగటున 196.23 మంది పోలీసులు అవసరం. ప్రస్తుతం సగటున 152.08 మందే విధులు నిర్వర్తిస్తున్నారు. కేసుల దర్యాప్తు సమర్థంగా సాగాలంటే అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమించడం తప్పనిసరి. మరోవైపు దేశవ్యాప్తంగా జిల్లా కోర్టుల్లో దాదాపు ఆరు వేల జడ్జీల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్రమే గతంలో వెల్లడించింది. యుద్ధ ప్రాతిపదికన వాటిని భర్తీ చేయాలి. చట్టాలను సమర్థంగా అమలు చేసి, నేరస్థులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వాలు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి.

– వేణుబాబు మన్నం

### ఆగని వేధింపులు

జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం- స్త్రీలపై అకృత్యాలకు సంబంధించి 2021లో దేశవ్యాప్తంగా 4.28 లక్షల కేసులు నమోదయ్యాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇవి 15శాతం అధికం. వాటిలో గృహహింసకు సంబంధించినవే 1.36 లక్షలు ఉన్నాయి. దేశీయంగా 2001-18 మధ్య కాలంలో అత్యాచార సంబంధిత నేరాలు ఏకంగా డెబ్భై శాతానికి పైగా ఎగబాకాయి. ఇల్లు, పనిచేసే చోటు, అంతర్జాలం... ఇలా అన్నిచోట్లా మహిళలకు వేధింపులు తప్పడంలేదు. ఈ క్రమంలో స్త్రీల భద్రతకు సంబంధించి 2021-22లో చేపట్టిన అంతర్జాతీయ అధ్యయనంలో మొత్తం 177 దేశాల్లో భారత్ 148వ స్థానంలో నిలిచింది.

Date : 01/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo :

